చెప్పుకోండి

1. సౌర వ్యవస్థలో అత్యంత బరువైన గ్రహం ఏది?
2. భారతదేశంలో అతిపెద్ద పరిశ్రమ ఏది?
3. భారతరత్న పొందిన మొదటి భారతీయ మహిళ ఎవరు?

చదవండి

కింది ఇచ్చిన పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Friendly

Ex : End



నవ్వుల్‌ పూలు

కష్టాలు అనుభవించాక వచ్చే విజయాలు ఎంతో తృప్తినిస్తాయి.

• ఏపీజే అబ్దుల్ కలాం



ఓంగ్ ట్విస్టర్స్

Pad kid poured curd pulled cod.

ఉత్తమ విద్యార్థి

కథ

కొత్తపేట ఉన్నత పాఠశాలలో పదో తరగతితో అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థికి 'ఉత్తమ విద్యార్థి పురస్కారం' ఇవ్వడం ఆనవాయితీ. అయితే, ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో రాజు, రాము.. ఇద్దరికీ మొదటి మార్కులు సమానంగా వచ్చాయి. ఎవరికి 'ఉత్తమ విద్యార్థి పురస్కారం' ఇవ్వాలనేది ప్రధానోపాధ్యాయుడు మాధవరావుకు అర్థం కాలేదు. దాంతో ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటుచేశాడు మాధవరావు. ''మనం అనుకున్నట్టుగానే ఆ ఇద్దరు విద్యార్థులు మూడు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అయితే, రాము మాత్రమే ఉత్తమ విద్యార్థి పురస్కారానికి అర్హత సాధించాడు!'' అని ప్రకటించాడు.

''ఇద్దరూ హాజరైతే.. రాము ఒక్కడే ఎలా అర్హత సాధించాడు సార్?'' కుతూహలంగా అడిగారు టీచర్లంతా. ''నేను మారువేషంలో ఇద్దరినీ ప్రత్యక్షంగా పరిశీలించి ఈ నిర్ణయానికి వచ్చాను. మొదటగా వారంరోజులపాటు ఉదయంపూట తోట మాలి వేషంలో ప్రకృతి వనానికి వెళ్లాను. అక్కడ రాజు కాసేపు ఆటలు ఆడుకున్నాడు. రాము మాత్రం శ్రద్ధగా మొక్కలకు నీళ్లు పోశాడు. మధ్యాహ్నం భృద్ధుడి వేషంలో వృద్ధాశ్రమానికి వెళ్లాను. అక్కడ భోజనాల మర్యలో కూర్చున్నాను. రాజు పిచ్చాపాటి మాటలతో గడిపాడు. రాము మాత్రం వృద్ధులకు భోజనాలు పెడుతూ, వారితో ప్రేమగా మాట్లాడుతూ గడిపాడు. సాయంత్రం అటెండర్ వేషంలో గ్రంథాలయానికి వెళ్లాను. రాజు సినిమా పత్రికలు చూస్తూ గడిపాడు. రాము మాత్రం విజ్ఞాన గ్రంథాలు చదువుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. బట్టీ పట్టి మార్కులు తెచ్చుకోవడం తెలివితేటలకు, విలువలకు కొలమానం కాదు. వృద్ధుల పట్ల ప్రేమ, పర్యావరణంపై బాధ్యత, పుస్తకాల్లోని సమాచారాన్ని విజ్ఞానం కోసం ఉపయోగించుకోవాలనే ఉక్కుపాదం.. ప్రతి విద్యార్థికీ ఉండాలి. అవి రాములో స్పష్టంగానే ఉన్నాయని నేను ప్రత్యక్షంగా గమనించాను. కాబట్టి, ఈ ఏడాది రామును 'మన పాఠశాల ఉత్తమ విద్యార్థి'గా ప్రకటిస్తున్నాను'' అని మాధవరావు చిరునవ్వుతో చెప్పగానే.. ఉపాధ్యాయులంతా చప్పట్లు కొట్టారు.

• కయ్యూరు బాలసుబ్రమణ్యం

కళ్లతో చూడండి

కింది బొమ్మ సరైన నీడ ఏదో కనుక్కోండి



ఆ ఉడుమేంటి?

ఖాళీలలో సరైన అక్షరాలను నింపి పదాన్ని కనుక్కోండి

R B A
E R L

జవాబులు

కళ్లతోకోండి: 1. ఐదు, 2. ఒక్కటి, 3. ఒక్కటి

ఆ ఉడుమేంటి?: BARREL

పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం. మా చిరునామా: zindagi@ntnews.com

పిట్ట్ ట్ట్ంగ్

డి.శ్రీవర్ష
నంగునూర్

ఏకైక పూలపండుగ బతుకమ్మ

తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటే గొప్ప పర్వమిది

బతుకమ్మ వేడుకల్లో ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియానాయక్

టేకులపల్లి, అక్టోబర్ 18: ప్రపంచంలో ఏకైక పూల పండుగ బతుకమ్మ అని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు ప్రపంచానికి చాటే గొప్ప పర్వం ఇదేనని స్పష్టం చేశారు. టేకులపల్లి మండల కేంద్రంలో బుధవారం పర్యటించిన ఆమె.. సాయంత్రం అక్కడ జరుగుతున్న బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి సంబురాలను ప్రారంభించారు. అలాగే అక్కడి మహిళలతో కలిసి కోలాటం వస్తూ బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ సిద్ధించాకే బతుకమ్మ పండుగకు పూర్వ వైభవం వచ్చిందని, ఆయన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని అన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పూలను పూజించే పండుగ తెలంగాణకే సొంతం కావడం మన అదృష్టమని అన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలందరూ సంతోషంగా ఉండాలన్న ఉద్దేశంతోనే సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరలను అందిస్తున్నారని అన్నారు. మహిళలు తమకు ఎంతో ఇష్టమైన పూలతో బతుకమ్మలను పేర్చి సంతోషంగా ఆడుకోవడం గొప్ప విషయమని అన్నారు. మహిళలు ఆటపాటలతో చేసే సందడి మంచి అనుభూతిని ఇస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బోమ్మెర వరప్రసాద్‌గౌడ్, బోడ బాలునాయక్, చీమల సత్యనారాయణ, జాలాది అప్పారావు, భూక్యా బాలకృష్ణ, మౌలానా, ఆనంతుల శ్రీను, రేణుక, దారావత్ మంగమ్మ, కుమ్మరి కిరణ్, మాలోత్ పూల్‌సింగ్, జర్పుల లచ్చు, జయరాజు, కొట్టె సురేశ్, కొండబత్తుల శ్యామ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియానాయక్

ఓటు హక్కు పక్కా..

- కొండరెడ్ల గ్రామాల్లో ఓటు హక్కు వినియోగంపై విస్తృత అవగాహన
- భద్రాద్రి కలెక్టర్ ప్రత్యేక చొరవను అభినందించిన ఎన్నికల కమిషన్
- 80 ఏళ్లు దాటిన వృద్ధులకు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం
- కొత్త ఓటర్లకు మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- క్లిష్టమైన పోలింగ్ కేంద్రాల్లో పోలీసుల ప్రత్యేక నిఘా

అశ్వారావుపేట మండలంలోని కొండరెడ్ల గ్రామంలో ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ) : ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఎన్నికల సంఘం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అధికార యంత్రాంగం ఎన్నికల నిబంధనలను కఠినతరం చేయడంతో పాటు ఓటు హక్కు వినియోగంపై విస్తృతంగా ప్రచారం చేస్తోంది. ఎలాంటి తప్పులు దొర్లకుండా ఓటరు జాబితాను రూపొందించడంతోపాటు వృద్ధులు, వికలాంగులు ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించుకునే వెసులుబాటు కల్పించింది. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎక్కడా లేని విధంగా కొండరెడ్లు కేవలం అశ్వారావుపేట నియోజకవర్గంలోనే ఎక్కువగా ఉండడంతో వారికి ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. కొండరెడ్ల గ్రామాలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి.. ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించడంతో కేంద్ర ఎన్నికల కమిషన్ రాజీవ్‌కుమార్ కలెక్టర్‌ను అభినందించారు.

అక్కడ ఓటు హక్కుపై అవగాహన

జిల్లాలోని ఒకే నియోజకవర్గంలో ఉన్న 8 కొండరెడ్ల గ్రామాల్లో 692 మందికి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. గండ్లగూడెం 80, సుదగోగులగూడెం 63, నడిమిదిడ్డిగూడెం 33, బండారిగుంపు 55, రెడ్డిగూడెం 238, తిరుమలకుంట 54, గోగులపూడి 85, పూసుకుంటలో 84 మంది ఓటర్లు ఉన్నట్లు గుర్తించారు. వీరి కోసం దగ్గర్లోనే పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీరంతా ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు.

క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా

జిల్లా ఎస్పీ ఎన్నికల కమిషన్ వృద్ధులు ఇంటి నుంచే ఓటు వేసే వెసులుబాటు కల్పించింది. జిల్లావ్యాప్తంగా 80 ఏళ్లు దాటిన వృద్ధులు 13,082 మంది ఉండగా.. వారిలో కదలలేని స్థితిలో ఉన్న వారికి ఇంటి నుంచే ఓటు వేసుకునే అవకాశం కల్పించారు. ఎన్నికలకు వారం రోజుల ముందుగా వారికి 12డీ ఫారం ఇచ్చి.. మొబైల్ టీం పరిశీలించిన తర్వాత ఓటు హక్కుకు అవకాశం కల్పిస్తారు. ఎలాంటి అభ్యంతరాలు లేని వారిని గుర్తించి ఎన్నికల అధికారుల బృందం అక్కడకు వెళ్లి ఓటు వేసే కార్యక్రమాన్ని చేపడుతుంది. దీంతో వందకు వంద శాతం ఓట్లు నమోదయ్యే అవకాశం ఉంది.

మోడల్ పోలింగ్ కేంద్రాలు

గతంలో కేవలం మహిళలు, వికలాంగులకు ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. కానీ.. ఈసారి యువతకు కూడా మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. నియోజకవర్గానికి ఒక కేంద్రాన్ని మోడల్‌గా చేయనున్నారు. జిల్లాలో కొత్త ఓటర్లు 22,096 మంది ఉన్నట్లు గుర్తించారు. యువత ఓటర్లు కూడా కీలకం కావడంతో వారికి ఓటు హక్కు వినియోగంపై విద్యాసంస్థల్లో అవగాహన కల్పించారు.

కొండరెడ్లకు అవగాహన కల్పించాం

అశ్వారావుపేట నియోజకవర్గంలోని 8 కొండరెడ్ల గ్రామాల్లో 692 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో కొత్త ఓటర్లను సైతం చేర్పించాం. గతంలో ఎలా ఉన్నా.. ఈసారి అందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాం. మహిళా పోలింగ్ కేంద్రాలతోపాటు వృద్ధులకు కూడా ప్రత్యేక కేంద్రాలు అందుబాటులో ఉంటాయి.

– రాంబాబు, అదనపు కలెక్టర్

వృద్ధులకు ఇంటి నుంచే ఓటు

80 ఏళ్లు దాటిన వృద్ధులు ఇంటి వద్ద నుంచే ఓటు వేసుకునే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించింది. ఈసారి ఎన్నికల నిబంధనలు చాలా కఠినంగా ఉన్నాయి. గోడలపై, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధుల ఫొటోలు లేకుండా ఇప్పటికే చర్యలు తీసుకున్నాం. ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు.

– ప్రియాంక అల, కలెక్టర్ భద్రాద్రి కొత్తగూడెం

గోళ్లపాడు.. అభివృద్ధి చూడు

- సుందరంగా మారిన మురికి కాలువ
- పూర్తయిన భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం
- వర్షపు నీటిని తరలించడానికి ప్రత్యేక పైప్‌లైన్‌లు
- కాలువపై పార్క్, ఓపెన్ జిమ్‌లు, వాకింగ్ ట్రాక్‌లు, ఆట పరికరాల ఏర్పాటు
- ఇటీవల పార్క్‌ను ప్రారంభించిన మంత్రి కేటీఆర్
- మంత్రి పువ్వాడ చొరవతో ఏండ్లనాటి సమస్యకు తెర

ఖమ్మం, అక్టోబర్ 18(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : గోళ్లపాడు చానల్ గురించి 60 ఏండ్లకు పైబడిన వారిని అడిగితే.. ఆ కాల్వ పూర్తి వైభవాన్ని, తాగునీటికి, సాగునీటికి ఆదెరువుగా ఉన్న సంగతులు పంచుకుంటారు. అదే కాల్వ గురించి.. 35ఏండ్లు పైబడిన వారినడిగితే ఆ కాల్వ ఆక్రమణలు, ఎటుచూసిన వ్యర్థాలమయమై, మురికికూపంగా మారిన దైన్యస్థితిని వివరిస్తారు. ప్రస్తుత జనరేషన్‌లో ఈ కాల్వ గురించి అడిగితే.. ఓపెన్ జిమ్‌లు.. వాకింగ్ ట్రాక్‌లు.. పచ్చని పార్కులు.. ఏదాని నాటి గోసను, కళ్లముందే జరిగిన ఊహించని అభివృద్ధిని టకటకా చెప్పేస్తారు. ఖమ్మాన్ని పాలించిన కొన్ని పార్టీలు గోళ్లపాడు చానల్ పక్కన నివసించే వారిని కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తే.. బీఆర్ఎస్ ప్రభుత్వం వారిని మనుషులుగా గుర్తించింది. స్వయంగా ముఖ్యమంత్రే వచ్చి స్థానికుల సమస్యలు తెలుసుకొని.. వారి ఏండ్లనాటి గోసను తీర్చేందుకు కోట్లాది రూపాయలు విడుదల చేసి, మురికి కూపం నుంచి వారిని విముక్తుల్ని చేశారు. నాడు మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు.. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గోళ్లపాడు వాసుల వద్దకు తీసుకెళ్తే.. నేడు మంత్రిగా ఉన్న పువ్వాడ అజయ్‌కుమార్ ప్రభుత్వం ఇచ్చిన నిధులను సద్వినియోగం చేసి, ఖమ్మం త్రీటౌన్ ప్రాంత దశాబ్దాల దారిద్ర్యానికి తెరవేశారు. మొత్తానికి గోళ్లపాడు చానల్ రూపురేఖల్ని మార్చారు. ఇదే మంత్రి అజయ్‌కుమార్ అభివృద్ధి మంత్రం.. జనం మెచ్చే జీవన సూత్రం.

ఇదీ గోళ్లపాడు చానల్ చరిత్ర..

ఖమ్మం త్రీటౌన్ ప్రాంతంలోని గోళ్లపాడు చానల్‌కు సుదీర్ఘ నేపథ్యం ఉంది. సుమారు వెయ్యేండ్ల క్రితం ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామానికి సమీపం నుంచి మున్నేరు ద్వారా ప్రస్తుత నగరపాలక సంస్థ పరిధిలోని ధంసలాపురం వరకు దాదాపు 11 కిలో మీటర్ల పొడవున ఈ కాలువ ఉన్నది. సాగునీటి సరఫరా నిమిత్తం గోళ్లపాడు చానల్‌ను తవ్వించారు. దాదాపు 66 ఆడుగుల వెడల్పుతో శతాబ్దాల తరబడి ఖమ్మం, పరిసర ప్రాంతాలకు సాగునీరు అందించిన కాలువ పలు పార్టీల 60 ఏళ్ల పాలనలో మురికి నీటి కూపంగా మారింది. కాలువకు ఇరువైపులా వెలసిన అక్రమ కట్టడాలతో పూర్తిగా కుచించుకుపోయింది. ఎటుచూసినా వ్యర్థాలే దర్శనమిచ్చేవి. కాలం మారుతున్న కొద్దీ.. జనాభా పెరుగుతున్న కొద్దీ రూరల్ మండలం నుంచి వస్తున్న కాలువ ఆనవాళ్లు కనబడకుండా పోయాయి. ఖమ్మం సారథినగర్ ప్రాంతంలోని కలెక్టర్ బంగ్లా మెయిన్ రోడ్డు నుంచి వస్తున్న మురుగు నీటి కాలువను మాత్రమే గోళ్లపాడు చానల్‌గా మున్సిపల్ కార్పొరేషన్ యంత్రాంగం పరిగణిస్తున్నది. కొన్ని రాజకీయ పార్టీల నాయకులు పేద ప్రజలతో కాలువ పక్కనే గుడిసెలు వేయించి వారి రాజకీయ అవసరాలను తీర్చుకున్నారు.

సుందరంగా చానల్

పేదలకు పట్టాలిచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే..

గోళ్లపాడు చానల్ విస్తరణ పనుల్లో ఇండ్లు కోల్పోయిన వారికి వైరా రోడ్డు సమీపంలో ఇండ్ల స్థలాలను బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చింది. సుమారు 630 మంది పేద ప్రజలకు ఇంటి స్థలాలను ఇచ్చారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రత్యేక కృషి కారణంగా పేదలకు ఇండ్ల స్థలాలు దక్కాయి. ఆ స్థలాల్లో మిషన్ భగీరథ మంచినీటి పైప్‌లైన్లు, బఫ్లిక్ టాయిలెట్లు నిర్మించారు. వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశారు.

పువ్వాడ కృషితో కంపు పోయింది

గతంలో గోళ్లపాడు చానల్‌లో మురుగుతోపాటు దోమలు, పందులు సంచారం చేయడంతో నానా అవస్థలు పడ్డాం. మా ప్రాంతంలో ఏళ్లతరబడి ఉన్న కంపు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కృషితో పూర్తిగా తొలగిపోయింది. అప్పటి గోళ్లపాడు చానల్‌కు.. ఇప్పటికీ చూస్తుంటే నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉంది. అన్ని హంగులతో పార్కులు, వాకింగ్ ట్రాక్‌లతో చూడచక్కగా తయారు చేశారు. సీఎం కేసీఆర్ పుణ్యమా అని సంతోషంగా ఉంటున్నాం. సీఎం కేసీఆర్‌కు, మంత్రి అజయ్‌కు రుణపడి ఉంటాం.

– షేక్ సైదాబీ, ఖమ్మం త్రీటౌన్

త్రీటౌన్ ప్రజల గోస తీరింది

త్రీటౌన్ ప్రాంత ప్రజలకు ప్రధాన సమస్య గోళ్లపాడు మురికి కాల్వ. దీని విషయంలో ఎన్నో పార్టీలు పేదలను మభ్యపెట్టి స్వప్రయోజనాల కోసం మోసం చేశారు. కానీ.. బీఆర్ఎస్ ప్రభుత్వం గోళ్లపాడు మురికి కాల్వను ఆధునీకరించేందుకు రూ.100కోట్ల నిధులను మంజూరు చేసింది. పనులు పూర్తి కావడంతో దోమల బెడద తగ్గడంతోపాటు మురుగు వాసన పోయింది. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చొరవతో నగరంలోని అన్ని ప్రాంతాల పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాయి.

– గుండాల కృష్ణ, స్థానికుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు

ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నా...

ఖమ్మం త్రీటౌన్ ప్రాంత ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నా. ఇప్పుడు చాలా సంతోషంగా ఉంది. గోళ్లపాడు చానల్ మురికి కాలువతో దాదాపు చాలా మంది ప్రజలు నరకం అనుభవించారు. వారి స్థితిని తలచుకుంటే చాలా బాధ వేసేది. ఇప్పుడు అదే కాల్వపై పార్కులో పిల్లలు ఆడుకుంటున్న దృశ్యాలు చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో త్రీటౌన్ సమస్యలను పరిష్కరించాను. ప్రస్తుత ఎన్నికల్లో నగర ప్రజలు తనను ఆశీర్వదించాలని కోరుకుంటున్నా.

– పువ్వాడ అజయ్‌కుమార్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి

ఆచరణలో సీఎం కేసీఆర్ హామీ..

గోళ్లపాడు చానల్ పరిసర ప్రజల దుస్థితిని తెలుసుకున్న అప్పటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ దాని స్వరూపాన్ని మార్చాలనుకున్నారు. 2016లో జిల్లా పర్యటనకు వచ్చిన సీఎం కేసీఆర్‌కు సమస్యను విన్నవించగా ఆయన వాడలన్నింటినీ సందర్శించారు. ఆ సందర్భంలో గోళ్లపాడు చానల్‌కు ఇరువైపులా చిన్నచిన్న ఇండ్లను నిర్మించుకుని జీవిస్తున్న పేదల స్థితిగతులను చూసి చలించిపోయారు. 'అందరికీ ప్రత్యామ్నాయం చూపిస్తాం. ఆరోగ్యకరమైన వాతావరణంలోకి వెళతారా?' అని స్థానిక ప్రజలను అడిగారు కేసీఆర్. సీఎం అడిగిన వెంటనే అందరూ అంగీకారం తెలపడంతో నిధులు మంజూరు చేస్తానని, తక్షణమే గోళ్లపాడు చానల్ ఆధునీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. దీంతో రంగంలోకి దిగిన నగరపాలక సంస్థ, పబ్లిక్‌హెల్త్ అధికారులు గోళ్లపాడు చానల్ ఆధునీకరణ పనులకు డీపీఆర్ రూపొందించగా.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. నగరాభివృద్ధి నిమిత్తం 2016-17 ఆర్థిక సంవత్సరంలో ముఖ్యమంత్రి ఖమ్మం నగరానికి రూ.100కోట్ల నిధులను కేటాయించారు. వాటిల్లో నుంచి గోళ్లపాడు చానల్‌కు రూ.56 కోట్లను మంజూరు చేశారు. కాగా.. పూర్తిస్థాయి ప్రక్షాళనకు ఆ నిధులు సరిపోవని భావించిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మరో రూ.14కోట్లు అదనంగా మంజూరు చేయించారు. మొత్తం రూ.100కోట్లతో గోళ్లపాడు చానల్ పనులు పూర్తయ్యాయి. మంత్రి హోదాలో పువ్వాడ అజయ్‌కుమార్ నిత్యం సమీక్షలు చేయడం, పనులను ఎప్పటికప్పుడు పరిశీలించడం, అధికారులకు సలహాలు ఇవ్వడంతో పనులు నిర్దేశించిన సమయంలోనే పూర్తయ్యాయి. ఇటీవల మంత్రి కేటీఆర్ ప్రారంభించారు.